RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

సంచిక : 310 సంపుటి : 02 ఆదివారం 28-9-2025 పేజీలు -8 వెల: రూ. 05.00

## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

తెలంగాణ స్టేట్ బ్యూరో పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

వివిధ అధికారులతో కమిషనర్ భేటీ



**హైదరాబాద్,**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా త్వరలో మోగనుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమావేశం నిర్వహించి ఎన్నికల సన్నాహాల కోసం ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం శనివారం వివిధ విభాగాల



## టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

### 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

- 31మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..
- సహాయక చర్యలకు ఆదేశం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**చెన్నై,**
తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ

## మూసీ ఉగ్రరూపం


### గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద

- ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక
- మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన
- ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా



**హైదరాబాద్,**
భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో

-మిగతా 2లో



## ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

- సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి
- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

**న్యూఢిల్లీ,**
ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన

-మిగతా 2 లో

# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు

### యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు



- ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు
- స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు
- వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు
- మల్లేపల్లి ఏటీసీ సెంటర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్,**
కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను

-మిగతా 2 లో



## కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర

- వచ్చే ఎన్నికల్లో రేవంత్ కొడంగల్ పోటీ అనుమానమే
- బీఆర్ఎస్‌లో చేరిన పలువురితో కేటీఆర్

**హైదరాబాద్**
వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ- చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. శనివారంకేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు. రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు. 'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టు-కుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే..

-మిగతా 2 లో



## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు


- ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నాం
- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడి

**శ్రీనగర్, -**
లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు- డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్‌చుక్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు- అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారిని ఇటీవల అరెస్టు చేసినట్లు- చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్‌కు పంపినట్లు- తెలిపారు. లద్దాఖ్‌లో చెలరేగిన హింస వెనుక వాంగ్‌చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటు-చేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీ-వల అరెస్టు చేశాం. అదేవిధంగా వాంగ్‌చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని

-మిగతా 2 లో

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

- నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జన్నార్



- హోంశాఖ ప్రత్యేకకార్యదర్శిగా సీవి ఆనంద్
- ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం

**హైదరాబాద్,**
తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు.

-మిగతా 2 లో

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

- ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,**
ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను

-మిగతా 2 లో

## యూపీ సీఎం వార్నింగ్

- మళ్లీ చెబుతున్నా.. అతిచేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు..
- అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోం



**న్యూఢిల్లీ,**
ఉత్తరప్రదేశ్ లో పలువురు 'ఐ లవ్ మహమ్మద్ ఆందోళనల పేరుతో హింసాత్మక ఘటనలకు పాల్పడుతుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అరాచకాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని వారికి పరోక్ష హెచ్చరికలు చేశారు. తాము అందరినీ గౌరవిస్తామని, కానీ అమాయక పౌరులను ఇబ్బందులకు గురిచేసే వాళ్లను క్షమించబోమని వార్నింగ్ ఇచ్చారు .'అరాచకం ఆమోదయోగ్యం కాదు. మేం అందరినీ గౌరవిస్తాం.

-మిగతా 2 లో

## సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలు

(మొదటి తరువాయి)

అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్‌నూ సందర్శించారు. వాంగ్‌చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది' అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీ-వలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారని, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్టు- చెప్పారు. లద్దాఖ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూలు పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు- పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీ-వల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్‌చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.

## కొడంగల్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

(మొదటి తరువాయి)

కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టు-కుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కమిషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటు-న్నారని మాజీ మంత్రి కేటీ-ఆర్ ఆరోపించారు. రూ.16వేల కోట్లతో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ఎలాన్ ప్రకారమే ఎంజీబీఎస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు- తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు.

## తెలంగాణలో పలువురు ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి తరువాయి)

టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు- చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు- చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు- చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు- చోరీని అరికట్టాలని కోరారు. ఓటు- చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని సూచించారు. బీహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## యూపీ సీఎం వార్నింగ్

(మొదటి తరువాయి)

మేం అందరికీ భద్రత కల్పిస్తాం. కానీ కొందరు భద్రతకు భంగం కలిగించే సాహసం చేస్తున్నారు. అమాయక పౌరులపై దాడులకు పాల్పడుతున్నారు. అలాంటి వారిపై రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా తగిన చర్యలు తీసుకుంటాం' అని యోగీ అదిత్యనాథ్ వ్యాఖ్యానించారు.పండుగలు, సంబరాల సందర్భంగా సుహృద్భావ వాతావరణాన్ని చెడగొట్టడం మంచి పద్ధతి కాదని యోగీ అన్నారు. 'పండుగలు, సంబరాల సందర్భంగా మంచి వాతావరణాన్ని చెడగొట్టడం ఆమోదయోగ్యం కాదు. నేను మళ్లీ చెబుతున్నా.. ఎవరైనా రోడ్లపైకి వచ్చి అల్లర్లను సృష్టిస్తే వాళ్లు అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదు' అని హెచ్చరించారు.

## స్థానిక ఎన్నికలపై ఈసీ కసరత్తు

(మొదటి తరువాయి)

ఉన్నతాధికారులతో కీలక సమావేశం నిర్వహించింది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ భేటీ- అయ్యారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, అదనపు డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరులు హాజరయ్యారు.

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి. ఇది యుద్ధ చర్యతో సమానం. కశ్మీర్ సహా అన్ని వివాదాస్పద అంశాలపై భారత్‌తో సమగ్ర చర్చలకు సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదాన్ని పాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని తెలిపారు. కాగా, పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాక్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు

(మొదటి తరువాయి)

ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు



వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు- నైపుణ్యాలు అవసరమని భావించామన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీల్లో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్శిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు చదువుతో పాటు- స్కిల్స్ ఉండాలని సూచించారు. నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# మూసి ఉగ్రరూపం

(మొదటి తరువాయి)

ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి 10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ



వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ÷ాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు-కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు.ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

(మొదటి తరువాయి)

తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు-చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ

-ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవి రాజీనామా చేసిన త్యాగశీలి

-అట్టహాసంగా జరిగిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**అక్షరవేదం ప్రతినిధి:పెద్దపల్లి, సెప్టెంబర్ -27:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు నిరంతరమైన (అవిరళ) కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు.

శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ, నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం, దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని, మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని, అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని , చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు.అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు , ఇతర ప్రజా ప్రతినిధులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, పద్మశాలి, బి.సి. కుల భాంధవులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. , సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

నైపుణ్య కోర్సులతో ఉపాధి గ్యారెంటీ

పెద్దపల్లి లో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే




**అక్షర వేదం ప్రతినిధి: పెద్దపల్లి, సెప్టెంబర్-27:** ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపెల్లి ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. ఏ.టి.సి నందు నైపుణ్య శిక్షణ పోందిన పిల్లలకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో ఏ.టి.సి లో 250 పైగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు.పెద్దపల్లి లలో ఐటిఐ ఏర్పడి 65 సంవత్సరాలు దాటిందని, ఇక్కడ కోర్సులు చేసిన అభ్యర్థులు సింగరేణి లో కూడా అనేక అవకాశాలు పొందారని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ గౌడ్, ఐటిఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా పచ్చదనం కార్యక్రమం

పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న సేవలు అభినందనీయం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్



**అక్షర వేదం:సెప్టెంబర్ 27,రామగిరి.** సెంటినరీ కాలనీ పరిధిలోని నాలుగు నూతన బస్ స్టాండ్ వద్ద,జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు గౌడ సత్తన్న ఆధ్వర్యంలో చెట్లను నాటడం జరిగింది.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న జరుపుకునే జాతీయ పర్యాటక దినోత్సవం దేశంలోని సాంస్కృతిక వారసత్వం,ప్రకృతి అందాలను ప్రపంచానికి పరిచయం చేసే రోజు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని,పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ పచ్చదనం పెంపొందించాలనే ఉద్దేశంతో చెట్ల నాటక కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానికులు లయన్స్ క్లబ్ సభ్యులు,యువత మరియు కాలనీ నివాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పర్యాటకం అభివృద్ధి చెందాలంటే మన పరిసరాలు పరిశుభ్రంగా,పచ్చగా ఉండాలి పర్యాటకులు మన ఊరిని సందర్శించినప్పుడు స్వచ్ఛమైన వాతావరణం,పచ్చని పరిసరాలు కనిపించాలి.ఒక్క చెట్టు నాటడం వలన సమాజానికి నీడ,ఆక్సిజన్,శుద్ధ వాతావరణం లభిస్తుంది.అందుకే ప్రతి ఒక్కరూ చెట్లను నాటి, సంరక్షణలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దంపతులు,సమ్మయ్య,జంగ తిరుపతి,జంగా రాజయ్య,రవీందర్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో రాత్రి ఘోర అగ్ని ప్రమాదం

యువకుల ధైర్యంతో తప్పిన పెను ప్రమాదం



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:** కోరుట్ల బెండపల్లి 18వ వార్డు హీరా మస్జిద్ సమీపం జగిత్యాల జిల్లా కో రుట్ల పట్టణంలోని ఒక ఇంటిలో రా త్రి 11 గంటల సమయంలో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇంటి యజమానులు వివాహ వే డుక కోసం నిర్మల్ వెళ్లి ఉండటం వ లన ఇది ప్రాణ నష్టం తప్పించేసిం ది.అయితే పేద కుటుంబం ఈ ప్ర మాదంలో తమ మొత్తం ఆస్తి కో ల్పోయింది.సమాజ్ వాదీ పార్టీ తె లంగాణ రాష్ట్ర సెక్రటరీ,మరియు యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెం ట్ మహమ్మద్ ముజాహిద్ సంఘ టన స్థలానికి చేరుకొని బాధితుల ను పరామర్శించారు.ఆయన మా ట్లాడుతూ,ప్రాణ నష్టం జరగకుండా ఉండటం సంతోషకరం కానీ ఆస్తి న ష్టం కారణంగా కుటుంబం చాలా క ష్టంలో ఉంది ప్రభుత్వం వెంటనే న ష్టపరిహారం అందించాలి ఇందిర మ్మ ఇల్లు పథకంలో ప్రాధాన్యత ఇ వ్వాలి అలాగే ధనవంతులు మరి యు దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి మద్దతు ఇవ్వాలి అ ని తెలిపారు.అగ్ని ప్రమాద సమ యంలో యువకులు చూపిన ధై ర్యం ప్రశంసనీయమని ముజాహిద్ అన్నారు.అడ్వకేట్ ఫసియుద్దిన్, నసీర్ ,పోలీస్ కానిస్టేబుల్స్ జాహి ద్, గంగాధర్, మరియు బెండపల్లి యువకులు కలిసి మంటలను అ దుపులోకి తీసుకువచ్చారు. అలా గే ఎలక్ట్రిషియన్ జునైద్ విద్యుత్ సరఫరాను నిలిపివేయడం వల్ల పె ద్ద ప్రమాదం తప్పింది.ముజాహిద్ ఈ సంఘటనలో సామూహిక బా ధ్యత ధైర్యం మరియు సమాజ ప ట్ల పట్టుదల చూపిన ప్రతి వ్యక్తిని ప్రత్యేకంగా అభినందించారు.

## వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన విఎస్ఎస్ఎస్




**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 27** గోదావరిఖని సమీపంలోని వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో బతకమ్మ, దసరా పండుగ సందర్భంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆర్,సి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సలహాదారులు కజాంపురం రాజేందర్, లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులు, వడ్లకొండ ఎల్లప్ప, సంస్థ. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వేముల రమేష్, భూపాలపల్లి జయశంకర్ అధ్యక్షులు ఉప్పల పవన్ కుమార్, ఆశ్రమ డైరెక్టర్లు ఎల్ మాధవ రెడ్డి , ఆకిరెడ్డి రామచంద్రా రావు , ఆశ్రమ గౌరవ సలహాదారుడు సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29న ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఉచిత గుండె పరీక్షలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (అక్షర వేదం) :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 29 న ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 వరకు మలక్‌పేటలోని కేర్ హాస్పిటల్స్ ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్ల తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుండె సమస్యలతో బాధ పడుతున్నవారికి ఈ సేవ అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యంగా యువతలో గుండె సంబంధిత ప్రమాదాలు, అసాధారణతలను ముందుగానే గుర్తించడం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. అన్ని వయసుల వారు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్ ప్రోత్సహిస్తోందని అన్నారు. మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, కార్డియాలజీ హెడ్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ గుండె జబ్బులకు ప్రధాన కారణాలు అనారోగ్యకరమైన ఆహారం, వ్యాయామం చేయకపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, పొగ త్రాగడం, అధిక మద్యం సేవించడం, అధిక రక్తపోటు, డయాబెటిస్, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం కూడా ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. ఛాతీ నొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, గుండె తడబాటు, లేదా దవడ, వీపు, చేతులు, కాళ్లలో నొప్పి వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటే ముందుగానే గుర్తించవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువతలో ఇలా చేయడం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.


## జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు





**అక్షర వేదం:సెప్టెంబర్ 27,రామగిరి.** బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని శనివారం నాడు రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం.కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు, ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పూలను దేవతలుగా పూజిస్తూ,ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు.తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు,వెంకటలక్ష్మీ నాగేశ్వరరావు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు పి.రాజేశం,ఆర్.రాజేశ్వరి,శ్యామల తో పాటు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ ప్లాంటేషన్ కాంట్రాక్టర్ల ఆవేదన

**అక్షర వేదం:సెప్టెంబర్ 27,రామగిరి**
గ్రామస్తుల నుంచి సింగరేణి యాజమాన్యం రక్షించాలని మాకు బిల్లు ఇప్పించాలని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం తెలియజేస్తున్నాడు. గ్రామ ప్రజలు అక్రమంగా రాత్రి పూట పశువులను పంపించి అక్కేపల్లి సైట్లో 14 హెక్టర్స్ ఫారెస్ట్ ప్లాంటేషన్ కు నష్టం కలిగిస్తున్నారు,పలు సార్లు చెప్పినా వారు వినడం లేదు మేము ఇట్లనే మేపుతాము మాకు సింగరేణి రెండవ కిస్తూ రాలేదు ఒకరిని చూసి ఒకరు పశువులను పంపుతున్నారు పశువులు రాకుండా ఉన్న కందకము కూడా వర్షానికి కూలిపోతున్నది.చెట్ల కాపరి చెప్పినా కూడా కూడా వినడం లేదు వారిని కూడా బెదిరిస్తున్నారు ఇక్కడ నువ్వు ఎందుకు ఉంటున్నావ్ అని బెదిరిస్తున్నారు.కావున మాకు ట్రెంచ్ సరిచేసి మాకు గ్రామస్తుల నుంచి మమ్ములను సింగరేణి యాజమాన్యం రక్షించాలని మాకు బిల్లు ఇప్పించాలని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యమ కొండా లక్ష్మణ్ బాపూజీ..!

### ఘనంగా కమాన్ పూర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..!



**అక్షర వేదం ప్రతినిధి:కమాన్ పూర్, సెప్టెంబర్ 27:**
దేశ సేవకు అంకితమైన ఉద్యమాల ఊపిరి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ చిరకాలం గుర్తించుకునే చిరస్మరణీయుడు తెలంగాణ స్వతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి, తన ఇంటిని సైతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు జంగపల్లి అజయ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, జూలపల్లి, సిద్ది పల్లె గ్రామ మాజీ ఉపసర్పంచులు పోలు దాసరి సాయికుమార్, జాబు సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వరద నీరు రాకుండా చర్యలు తీసుకోండి సేఫ్టీ జి.ఎం



**అక్షర వేదం: సెప్టెంబర్ 27,రామగిరి.**
వరద నీరు ఉపరితల గని లోనికి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అన్నారు.శనివారం రామగుండం-3 ఏరియా లోని ఓసిపి2 ఉపరితల గనిని సందర్శించి,భారీ వర్షాలకు గని లోనికి వచ్చిన వరద నీటిని పరిశీలించారు.వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉపరితల గనిలోనికి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని,అందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.వారితోపాటు ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్.వెంకటరమణ,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్,మేనేజర్ కె.వి.రామారావు,అధికారులు కోల శ్రీనివాస్,పులి మహేందర్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డుల వెంటనే ప్రభుత్వం జారీ చేయాలి

### - బిజెపి కార్యాలయంలో చిట్నేని రఘు బిజెపి సీనియర్ నాయకులు



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
కోరుట్ల నియోజకవర్గం ప్రజలందరికీ దసరా మరియు బతుకమ్మ, దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మెట్ పల్లి పట్టణం లోని బిజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా క్టర్ రఘు మాట్లాడుతూ జర్నలి స్టుల అక్రిడేషన్ కార్డులు,హెల్త్ కా ర్డుల వెంటనే ప్రభుత్వం జారీ చే యాలనితెలంగాణ లో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పడి దాదాపు రెండు సం వత్సరాలు అవుతున్న జర్నలిస్టు అక్రిడేషన్ ఇవ్వడంలో కాంగ్రెస్ ప్ర భుత్వం వైఫల్యం చెందింది.ఏలక్ష న్ ముందు జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కాంగ్రెస్ జర్నలిస్ట్ లకు ఎన్నో హామీలు ఇచ్చింది కనీసం ఒక్క హా మీకూడనెరవేర్చలేదు.జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి జర్నలిస్టుల హెల్త్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యలతో ఉన్నవి ఆ సమస్యలను వెంటనే ప రిష్కరించాలి ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇచ్చే ఒకే ఒక్క అవకాశం అక్రి డేషన్ మాత్రమే అది కూడా ఇవ్వ కపోవడం దురదృష్టకరం జర్నలి స్టుల కుటుంబాలకు అందరికీ బ స్సు పాస్ లు స్టేట్ పాస్ ఇవ్వాలి వెంటనే హెల్త్ కార్డులు జారీ చేసి హెల్త్ కార్డులో ఉన్న సమస్యలు అ న్నీ తీర్చాలి.ఈ కార్యక్రమంలో బి జెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేంద ర్ ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి లు సుంకేటి విజయ్ ,కుడుకల ర ఘు,బీజేవైఎం నాయకులు గోప నవేని రమేష్ యాదవ్, చెక్కల శ్రీ కాంత్, కోసగంటి మహేష్, తదిత రులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య సిబ్బందికి ఆప్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సఫాయిమిత్ర సురక్ష శివార్ కార్య క్రమంలో భాగంగా మెట్ పల్లి ము న్సిపల్ కార్యాలయంలో మున్సిప ల్ కమిషనర్ టి మోహన్ పారిశు ద్ధ్య సిబ్బందికి వన మహొత్సవ సి బ్బందికి ఆప్రాన్లు హ్యాండ్ గ్లౌజులు పంపిణీ చేశారు.కమిషనర్ మాట్లా డుతూ పారిశుద్ధ సిబ్బందికి డ్రెస్ కో డ్ లో భాగంగా ఆప్రాన్లు మరియు చెత్త ఎత్తేటప్పుడు పారిశుద్ధ్య సి బ్బందికి ఇబ్బంది కలగకుండాహ్యాం డ్ గ్లౌజులు ఇవ్వడం జరిగిందని తె లిపినారు.ఈ కార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

## మండల కేంద్రంలోని దుర్గామాతలను దర్శించుకున్న కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్



**అక్షర వేదం ప్రతినిధి: కమాన్ పూర్ సెప్టెంబర్ 27:**
దుర్గామాత శరన్నవరాత్రు లోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కమాన్ పూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సయీద్ అన్వర్, స్థానిక బస్టాండ్ సమీపంలో చత్రపతి శివాజీ యువసేన, ఆధ్వర్యంలోని, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోని, సుభాష్ నగర్, శ్రీనగర్ , కిష్టంపల్లి హనుమాన్ టెంపుల్, కమాన్ పూర్ ఎక్స్ రోడ్ బాపుజీ నగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మ వారులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడుతూ లోక మాత అయినటువంటి శ్రీ దుర్గా మాత ఆశీస్సులు కమాన్ పూర్ లోని ప్రజలందరు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు పొందాలని దుర్గామాతలను కోరుకున్నట్టు తెలిపారు,వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు PACS చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, రామారావు, అంబీర్ శ్రీనివాస్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, రంగు సత్యనారాయణ, బొల్లపెల్లి శంకర్,అనవేని లక్ష్మీరాజం, మల్యాల తిరుపతి, మల్యాల మహేష్ గౌడ్, నగునూరి నరసయ్య గౌడ్, ముస్తాక్,బొజ్జ సాగర్ బొంపెల్లి మల్లేష్, కుక్క రవి,వెంగళి రాజయ్య, సజ్జనపు శోక్కయ్య, చాట్ల రాజమల్లు,గట్టయ్య, జంగపెల్లి రవి, తిరుపతి,కమ్మగోని అనిల్,ప్రకాష్,లింగయ్య, తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఎన్నికల విధులలో దీర్ఘాకాలిక వ్యాది గ్రస్తులకు,గర్భిణీలకు మి నహాయింపు ఇవ్వాలి

### టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా అ ధ్యక్షులు తిరుకోవెల శ్యామ్ సుం దర్



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
త్వరలో జరగనున్న స్థానిక సంస్థ ల ఎన్నికలలో విధులు నిర్వహిం చబోతున్న ఉపాధ్యాయులలో వి కలాంగులు, దీర్ఘాకాలిక వ్యాధులు గలవారు, గుర్భిణీ ఉపాధ్యాయు లు, పదవి విరమణకు దగ్గరలో ఉ న్నవారిని, చిన్న పిల్లలు గల మ హిళా ఉపాధ్యాయులకు మానవ తా దృక్పధంతో ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు పరిపాలన ధికారి కి ప్రతినిధ్యం చేయడం జరి గింది.కార్యక్రమంలో అధ్యక్షప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ పా ల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్య మంత్రి సహాయ నిధి

### ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు




**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
పేద ప్రజలకు అండగా ముఖ్యమం త్రి సహాయనిధి ద్వారా ఆదుకుం టూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్ర భుత్వం అని టీపీసీసీ డెలిగేట్ సు జిత్ రావు అన్నారు.ఈ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కి సం బంధించిన 3 లక్షల 25వేల గల చె క్కులను శనివారం వారి నివాసం లో లబ్ధిదారులకు అందజేశారు. ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్య మంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్య మంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమం త్రి సహాయనిధి ద్వారా అందజే యడం జరుగుతుందని అని అ న్నారు.ఈ కార్యక్రమంలో మెట్ ప ల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చై ర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసా న్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అ ధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా, టీపీ సీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రుత్త నారాయణ,మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, టీ పీ సిసి సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మ నోజ్,మాజీ ఎంపిటిసి సిగారపు అ శోక్,కల్లెడ గంగాధర్,సమీర్ సర్కా ర్,నల్లపు పోతూరాజు శ్రీకాంత్ సీ ఎం సహాయనిధి లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రామ్ సేన అమ్మవారి మండ పంలో కుంకుమ పూజ




**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
పట్టణంలోని టీచర్స్ కాలనీ రామ్ సేన ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ దేవి మండపంలో అమ్మవారికి సా మూహిక కుంకుమార్చన, అమ్మ వారికి గాజుల అలంకరణ కార్యక్ర మాలు నిర్వహించారు. మాతలు భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో రామ్ సేన, సిద్ధి వినాయ క కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొ న్నారు.

## గ్రూప్ వన్ ఫలితాల్లో ఎంపీడీ వో గా ఉద్యోగం సాధించిన శ్రీ లేఖ



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:**
మెట్ పల్లి పట్టణానికి చెందిన బా జోజి సురేష్ అన్నయ్య, బాజోజి శ్రీ నివాస్-వినోద ల పుత్రిక శ్రీలేక ప్ర శాంత్ కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చిన గ్రూప్ 1 ఫలితాల్లో ఎంపీడీవో గా ఉద్యోగం సాదించిన సందర్భం గా విశ్వబ్రాహ్మణ సంగం సభ్యులు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు సాధించలేనిది ఏదీ లేదు అనటానికి శ్రీలేక నిదర్శనం అన్నారు.శ్రీలేక మోదట పంచాయ తీ కార్యదర్శి గా ఉద్యోగం లబించి న ఉన్నత విద్య పట్ల మక్కువ తో మళ్ళీ చదివి గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంట్(ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉద్యోగం సాధించారు.అయిన తన యొక్క సాదన ఆపకుండా శ్రీలేఖ ప్రస్తుతం గ్రూప్ 1 ఫలితాల్లో ఏంపి డిఓ గా ఉద్యోగం సాదించారు నేటి యువత కు శ్రీలేక ఒక ఆదర్శం కా వాలని కోరుకుంటున్నాము అని అ న్నారు. శ్రీలేఖ మెట్ పల్లి పట్టణం లోని నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూ ల్లో నర్సరీ నుంచి పదవ తరగతి వ రకు చదువుకున్నారని స్కూల్ యాజమాన్యం శ్రీలేఖను అభినం దించారు.

# రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి





**– తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ**

**అక్షర వేదం /పాలకుర్తి :- సెప్టెంబర్ 27.** బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్‌తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్‌జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్యభారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి పెనుగొండ రమేష్,జనగామ జిల్లా పోపా సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి చిదురాల ఎల్లయ్య,తో కలిసి సుధాకర్ పాల్గొని మాట్లాడారు . తొలిదశ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన జలదృశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేదికగా మార్చారని, జలదృశ్యంలోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు .అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం బాపూజీది అని కొనియాడారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.బాపూజీ ఘనత ను భావితరాలకు తెలిసేలా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం ప్రధానకార్యదర్శి చిదురాల మార్కండేయ, విగ్రహ కమిటీ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ వెంకటేశ్వర్లు, విగ్రహ కమిటీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి సోమేశ్వర్, కాటబత్తిని సోమేశ్వర్, చిలుకమారి ఉప్పలయ్య, చిలుకమారి వరప్రసాద్, చిలుకమారి శ్రీధర్,కామారపు సునిల్, చిదురాల దేవేందర్,ఈగ శ్రీను, ఎనగందుల శ్రీనివాస్, రాపోలు రాంబాబు, వైట్ల పుండరీకుడు మార్గం సారంగపాణి, మార్గం సతీష్, పొన్నాల వీరయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం



**అక్షర వేదం/కోరుట్ల సెప్టెంబర్ 27:** ప్రజలకు సత్వర న్యాయం జరగా ల్సిన సమయంలో మీడియాషన్ కేంద్రాల ఏర్పాటు శుభపరిణామం అని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు అన్నారు. ఇటీవల మెట్ పల్లి కోర్టు నుండి మీడియా షన్ శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయ వాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసు నూరి శ్రీనివాస్ లను ఈ సందర్భం గా ఆయన సన్మానించారు.అనం తరం ఆయన మాట్లాడుతూ, కక్షి దారుల మధ్య రాజీ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావడం అభినం దనీయం అన్నారు. మధ్యవర్తిత్వ కేంద్రాలతో కక్షిదారులకు ఉపయో గం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమం లో న్యాయవాదులు మార్క వంశీకృష్ణ, ఉడుత ప్రశాంత్ మహ ర్షి, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మ న్ కూన గోవర్ధన్, కిషన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వాకిడి సత్యం రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు యండి కుత్బుద్దీన్ పాషా, ఫిషర్ మెన్ కమి టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రుత్త నా రాయణ, మాజీ ఎంపిటీసి సింగర పు అశోక్, ఫిషర్ మెన్ ఉమ్మడి జి ల్లా డైరెక్టర్ కల్లెడ గంగాధర్ లు ఉ న్నారు.

# వర్షానికి కూలిన గుడిసె



**అక్షర వేదం/ కాటారం, సెప్టెంబర్ 27** కాటారం మండలం చిదనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బొప్పారం గ్రామంలో మంతెన సరోజన ఆమె కొడుకు రాధాకృష్ణ అర్ధరాత్రి సమయంలో నిద్దిస్తుండగా ఒంటిగంట ప్రాంతంలో ఏదో ఒక శబ్దం రావడంతో ఆ శబ్దం ఏంటని చూడగా అది వాళ్ళు నివాసం ఉండే ఆ గుడిసె విరిగిపోతుందని భయాందోళనకు గురై వాళ్ళిద్దరూ ఒరావూరిన బయటకి పరిగెత్తడం జరిగింది పరిగెత్తిన రెండు నిమిషాలకు ఆ గుడిసె కూలిపోయింది ఎవరైనా పెద్దలు ఈ విషయం చూసి వాళ్లకు ఆర్థికంగా సహాయం చేయగలరు అని వాళ్లు తినే సామాగ్రి బోళ్ళు అన్ని పగిలిపోయి ఎక్కడికక్కడ చిందరవందర అయినాయి దిక్కు తోచని స్థితిలో ఉన్న మాకు ప్రభుత్వం అండగా ఉండాలి అని కోరారు

# జనగర్జన సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి



**అక్షర వేదం/ వనపర్తి:** అచ్చంపేట పట్టణములో ఆదివారం జరగబోయే జనగర్జన సభకు బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానుండడంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సభాస్థలిని పరిశీలించి నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కె.టి. ఆర్ సభకు వేలాదిగా తరలివచ్చే అవకాశం ఉందని గద్వాల సమావేశం ఇందుకు ఉదాహరణ అని వచ్చే నాయకులకు,కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు.బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

# అమ్మ దయ ఉంటే చాలు అన్నీ ఉన్నట్టే..

**మాజీ మంత్రి కొప్పుల**



**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 27** రామగుండం నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోదావరిఖని జవహర్ నగర్ లో గల శ్రీ జయ దుర్గా దేవి ఆలయంలో శనివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో చండీ హెూమం కార్యక్రమాన్ని మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ సెహ్నాలత దంపతులు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు, భక్తులు నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.అనంతరం పలువురు భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త వేణు మలాని, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, పెంట రాజేష్ కౌశిక్ హరి, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురవి మండలంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

**– మాజీ మంత్రి, శ్రీమతి సత్యవతి రాథోడ్**





**అక్షర వేదం/కురవి, మహబూబాబాద్ జిల్లా:- సెప్టెంబర్ 27.** డోర్నకల్ నియోజకవర్గ కురవి మండలం, పెద్దతాండ గ్రామానికి చెందిన శ్రీమతి బాణోత్ పద్మ – బోడె కుమార్తె లావణ్య వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి సత్యవతి రాథోడ్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు.

సీరోల్ మండలంలోని సూదనపల్లి గ్రామనికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,రైతు కోఅర్డినేటర్ గాండ్ల వెంకన్న కూతురు సాహితీ–ఎనోష్ వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి,శ్రీమతి సత్యవతి రాథోడ్

# మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సద్దులబతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు..



**అక్షర వేదం /కలెక్టర్ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లా :-సెప్టెంబర్ 27.** ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పాల్గొని జిల్లా ప్రజలకు, మహిళ ఉద్యోగులకు, ప్రతి ఒక్కరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెండాలు వేరైనా..! బిఎజెండా ఒక్కటే..!!



**అక్షర వేదం/మహబూబాబాద్:- సెప్టెంబర్ 27.** తెలంగాణ గడ్డపై మరెక్కడా కనీవినీ ఎరుగని రీతిలో, మానుకోట కేంద్రంగా ఒక చారిత్రక ఉద్యమం రూపుదిద్దుకుంటోంది. రేపటి మహా గర్జన వెనుక జరుగుతున్న ప్రచారం చూస్తుంటే, ఇది కేవలం ఒక సభకు పిలుపులా లేదు, ఎస్టీ నుంచి లంబాడాలను తొలగించి తమ అస్తిత్వాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారన్న ఆవేదనకు అక్షర రూపంలా ఉంది.

ఇది కదా..!గిరిజన సమాజం..!!ఏళ్లుగా ఆశిస్తున్నది..!!!సంఘాల జెండాలు వేరైనా, తమ జాతి కోసం నాయకులంతా ఏకమై, బాధ్యతను భుజానకెత్తుకుని తండాలను చుట్టేస్తున్న ఈ దృశ్యం, గిరిజన బిడ్డల గుండెల్లో సరికొత్త ఆశలను, ప్రగాఢ విశ్వాసాన్ని నింపుతోంది. వారి ఐక్యత, వారి పోరాట పటిమ తమ హక్కులను కాపాడుతుందన్న ధీమా ఇప్పుడు ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది రేపటి మహా గర్జన కేవలం నిరసన కాదుబీ అది గిరిజన జాతి ఐక్యతకు, వారి గుండెల్లో మండుతున్న ఆవేదనకు నిలువుటద్దం. రేపటి సభ గిరిజనుల భవిష్యత్తును మలుపు తిప్పే రోజు కానుందా? యావత్ తెలంగాణ రాష్ట్రం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది!

# హెడ్ కానిస్టేబుల్ కూతురు ఎంపీడీవో

**–గ్రూప్ 4 నుండి గ్రూప్ 1 వరకు అన్నింటిలో ఉద్యోగాల సాధన**



**రామగిరి సెప్టెంబర్ 27:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో హెడ్ కానిస్టేబుల్ కూతురు ఎంపీడీవో పోస్టు సాధించింది. కరీంనగర్ మండలం వల్లంపహడ్ గ్రామానికి చెందిన సాదినేని రాజు, లావణ్య దంపతులకు ప్రియాంక, ఐశ్వర్య ఇద్దరు కూతుర్లు. హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాజు ఉద్యోగరీత్యా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో స్థిరపడ్డాడు. ప్రియాంక ఉన్నత ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో 2020 నుండి యూపీఎస్సి ప్రిపరేషన్ అవుతుంది. ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 4లో 457, గ్రూప్ 3లో 244 ర్యాంకు సాధించింది. ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రియాంకకు గ్రూప్ 1 లో ఎంపీడీవో పోస్టు సాధించింది ఈ మేరకు శనివారం రాత్రి హైదరాబాద్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీడీవో గా నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా అందుకుంది. మొదటి ప్రయత్నంలోనే ఎంపీడీవో గా ఉద్యోగం సాధించిన ప్రియాంకను పలువురు అభినందిస్తున్నారు.

# సమాజహితంలో రాధాకృష్ణ సేవలు ప్రశంసనీయం



**అక్షర వేదం/ హైదరాబాద్** సైదాబాద్ మండల ఉప విద్యాధికారిగా పనిచేసి ఇటీవల రిటైర్డ్ పొందిన రాధాకృష్ణ సేవలు ప్రశంసనీయమని వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు వారిని అభినందిస్తూ,శాలువా జ్ఞాపికతో అభినందిస్తూ కొన్నియాడారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వాతి రఘు నారాయణ, అలాగే యశ్వంత్ చిన్నమ్మ సత్యవతి, మరియు విశ్రాంత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరవస్తు రఘువీర్, స్కూల్ అసిస్టెంట్ తిరునగరి దామోదర్,రజిత (రాధిక),శ్రీపేరుంబూదూరు మురళి తదితరులు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొంటూ వారిని అభినందించారు.

# 50 కోట్ల తో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే






**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 27**
రామగుండంలో అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీని విద్యార్థులకు అందించడమే తమ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. శనివారం 50కోట్ల వ్యయంతో ఈ ఏటీసీ సెంటర్ ని ప్రారంభించామని, ఈ సెంటర్ ద్వారా స్థానిక యువతకు నూతన అవకాశాలు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఐటీ, స్కిల్ డెవలప్మెంట్, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సెంటర్ రామగుండం ప్రాంతానికి మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచడానికి ఈ కేంద్రం ఉపయోగపడనుందనీ తెలిపారు. రామగుండంలో అభివృద్ధి దిశగా మరో అడుగుగా ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిలవనుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు న్నారు

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన

## డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి:**
వనపర్తి జిల్లా లో రాజపేట సమీపంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కలిసి ప్రారంభించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంజూరు చేయగా వనపర్తిలో చదువుకున్నందుకు వనపర్తి కి కూడా మొదటి విడతలోనే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ని మంజూరు చేశారని తెలిపారు. డిసెంబర్ 3 తేదీ నా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి నుంచి విద్యకు పెద్దపీట వేస్తూ, పలుమార్పులు చేస్తూ, నాణ్యత మైన విద్యను విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో పని చేస్తుందని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఆయన క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న సమయంలో వనపర్తి నియోజకవర్గంలో ఐటిఐ కాలేజీని మంజూరు చేయించుకొని పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణంలోనే ఐటిఐ తరగతులను ప్రారంభించుకున్నామని అన్నారు. 2014 లో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఐటిఐ కాలేజ్ నీ రాజపేట సమీపంలో నిర్మించుకున్నాము అని తెలిపారు. ఏ టి సి సెంటర్ ను టాటా కంపెనీ వాళ్ళు ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్నారని తెలిపారు. టాటా మోటార్స్, వస్తువులలో నాణ్యత ఉంటుందని అన్నారు. ఏటీసీ సెంటర్లో చదువుకున్న విద్యార్థులకు చదువు పూర్తి అయిన తర్వాత వారి మెరిట్ ఆధారంగా వారి కంపెనీలో జాబ్స్ ఇచ్చే విధంగా ఏటీసీ సెంటర్లో పనిచేస్తాయని అన్నారు. ఐటిఐ చదువుకున్న విద్యార్థులు చదువు పూర్తి అయిన తర్వాత జాబ్స్ కోసం తిరుగుతూ సమయం వృధా చేసేవారని ఐటిసి సెంటర్ల పుణ్యాన సమయం వృధా కాకుండా ఉద్యోగాలు వస్తాయని అన్నారు. వనపర్తి ఐటిసి సెంటర్ ను 6 కోట్ల ఆర్థిక వ్యయంతో నిర్మించుకున్నామని, ఐటిసి చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాల్లో స్థిరపడిన తర్వాత వనపర్తి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అతి తక్కువ కాలంలో ఐటీసీ సెంటర్ నిర్మాణం చేసిన ఇంజనీర్ అనిల్ ను అభినందిస్తూ శాలువ కప్పి సన్మానించారు. ఐటీసీ సెంటర్ జిల్లాకు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, రాష్ట్ర మైనార్టీ నాయకులు కమర్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ , వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజాకృష్ణదేవ రావు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన

## - డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి:**
దేవి శరన్న రాత్రులను వనపర్తి సంస్థాన వారసులు రాజాకృష్ణదేవరావు అత్యంత భక్తిశ్రద్ధలతో ,ఉపవాస దీక్షలతో చేయబడతారు అందులో భాగంగా నవరాత్రులు పూర్తయ్యే వరకు ఆయన వనపర్తిలో తన నివాసంలో ఉంటూ ప్రత్యేక పూజలు చేయడం మొదటి నుంచి ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా శనివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి,శాలువాతో సన్మానించారు.
ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, రాష్ట్ర ప్రభుత్వం విజయాలపై చర్చించారు. రేవంత్ రెడ్డి సాహసపేతమైన కుల గణన చేపట్టి ఎస్సీ రిజర్వేషన్, బీసీ రిజర్వేషన్ చేయడం శుభ పరిణామమని మాట్లాడారు.
వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు.కార్యక్రమంలో ఈపీసీసీప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి బాలరాజ్, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల నిరంజనుడి ముందస్తు ప్రణాళికతో నాటి మొండి కుంట నేడు జలసిరులతోలక్ష్మీకుంట.

## కృష్ణా జలాల తరలింపుంతో సస్యశామలమైన పాడి పంటలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అక్షర వేదం/ వనపర్తి:**
నట్టడవిలో సిరులు కురిపిస్తున్న లక్ష్మికుంట సందర్శనలో నీళ్ల నిరంజనుడికి అపూర్వస్వాగతం.
శ్రీనివాసపూర్ రిజర్వ్ ఫారెస్ట్ నందు ఆధునీకరించిన లక్ష్మికుంట సమృద్ధిగా కురిసిన వర్షాలతో అలుగుపారుతున్న సందర్భంగా రైతులు,బి.ఆర్.ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు శనివారంమాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ లక్ష్మికుంట చెరువును చేరుకొని అలుగు పారుతున్న గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ శ్రీనివాసపూర్ రిజర్వ్ ఫారెస్ట్ నందు చిన్న కుంటగా ఉండి ఎటువంటి మరమత్తులు లేకుండా నిరుపయోగంగా ఉండడంతో అనాడు రైతులు ఈ కుంటను అభివృద్ధి చేస్తే భూగర్భ జలాలు పెరగడంతో పాటు ఫారెస్టులోని జీవరాశులకు సౌలభ్యంగా ఉంటుందని కోరగా స్పందించిన తాము ఒక బృహత్తర ప్రణాళికతో అటవీశాఖ అనుమతులు సాధించి నాటి మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ సహకారముతో చిన్నగా ఉన్న మొండికుంటను ఆధునీకరించి లక్ష్మికుంటగా నామకరణం చేయడం జరిగింది అని అన్నారు.దాదాపు 4కిలోమీటర్ల దూరములో ఉన్న ఈదుల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా ఎత్తిపూసి రెండు సంవత్సరాలు నింపడం జరిగిందని ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి అలుగు పారడం సంతోషాదయకం అని అన్నారు.ఈ లక్ష్మికుంటతో దాదాపు 400బోర్లు రీఛార్జ్ అవుతూ 650 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.
అదేవిధంగా ఫారెస్ట్ లోని అటవీ జీవరాశులు కుందేలు,నెమళ్ళు,దుప్పులు,నెమళ్ళు వంటి జంతువులుకు నీటి సౌకర్యం కలగడంతో అటవీ సంపద కూడా పెరుగుతుందని అని అన్నారు.ఈ సందర్భంగా రైతులు,నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల. అశోక్,కె.మాణిక్యం,గంధం.పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

# పేద ప్రజలకు డాక్టర్ వివేక్ చేసిన సహాయాలతో ప్రజల్లో మంచి పేరును సంపాదించుకున్నారు అని గౌని యాదగిరి అన్నారు..



**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా :- సెప్టెంబర్ 27.**
స్థానిక సంస్థల ఎన్నికల్లో డి.ఎస్.ఎఫ్.ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్, సపోర్ట్ కోసం వివిధ పార్టీలకు చెందిన నాయకుల ఆలోచనలు..
మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పేద ప్రజలకు డాక్టర్ వివేక్ చేసిన సహాయాలతో ప్రజల్లో మంచి పేరును సంపాదించుకున్నారు...
స్థానిక సంస్థల ఎన్నికల్లో డాక్టర్ వివేక్, సపోర్ట్ చేసిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొంది తీరుతారని ఆశ భావంతో ఉన్నట్టు సమాచారం..మంచి చేయడంలో , పేదలకు సహాయం చేయడం లో ముందుకు వచ్చే ఇలాంటి నాయకులను మనం గౌరవించడం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను గౌరవించడం లాంటిదే.మంచి మనసున్నా నాయకులను గెలిపించుకొని సరైనా రీతిలో పాలనా జరగాలి అంటే ప్రజలకు సేవ చేసే గుణం ఉండాలి.ఆ విషయం లో డాక్టర్.వివేక్ ముందున్నారు.అక్షర వేదం న్యూస్ రిపోర్టర్ గౌని యాదగిరి పరిశీలించి శోధించి విషయాన్ని తెలియజేస్తున్నారు.

# కమిషనరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

## - స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**అక్షరవేదం /గోదావరిఖని: సెప్టెంబర్ 27**
స్వాతంత్ర సమరయోధుడు, తొలి మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని.. మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండా లక్ష్మణ, తర్వాత 1967, 1972లో భువనగిరి నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారు. తెలంగాణ కోసం ఉద్యమించి, ఉద్యమకారులతో ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష, ఢిల్లీలో జంతర్మంతర్లో సత్యాగ్రహం చేయడం ఆయన పోరాట స్ఫూర్తికి నిదర్శనం. ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే సమాంతర ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని తేల్చిచెప్పారని వారి జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, శేఖర్, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆత్మవిశ్వాసానికి వేదిక బతుకమ్మ.. ఎమ్మెల్యే





**అక్షరవేదం/గోదావరిఖని: సెప్టెంబర్ 27**
రామగుండం నగరపాలక మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో మున్సిపల్ కమిషనర్ జల్ద అరుణ శ్రీ తో కలిసి ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా, మహిళల ఆరాధనకు, ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగలో ప్రతి ఒక్కరూ ఏకతా భావంతో, ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలకు గుర్తుగా నిలిచే బతుకమ్మ వేడుకలను ప్రతి ఇంటికి చేరువ చేయడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. అలాగే మహిళల భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి అత్యంత ముఖ్యమని, ఈ తరహా సాంప్రదాయ పండుగలు మహిళల, ఆత్మవిశ్వాసానికి వేదికవుతాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన టీపీసిసి డెలిగేట్ సుజిత్ రావు

**అక్షర వేదం/మల్లాపూర్ సెప్టెంబర్ 27**
ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వం ప్రజలను ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మొగిలిపేట గ్రామం లో మల్లాపూర్ మండలం కి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన 9 లక్షల 25 వేల విలువగల 17 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కిసాన్ కాంగ్రెస్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గంధం రాజేశం,మల్లాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల రాజు, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,మండల ఫిషర్మాన్ అధ్యక్షుడు రొద్ద రాజు,మాజీ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రాములు,మొగిలపేట విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్,మాజీ విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్, మసుల చిన్నయ్య,మిట్టపల్లి మహేష్, ఎండి సల్మాన్,సుద్దాల సతీష్, దేవ రవి,కల్లెడ గంగాధర్,ఎండి జాఫర్,సింగరపు అశోక్,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్, ఎట్టేం మల్లేశ్,పోతు గోపి,సమీర్ సర్కార్,నల్లపు పోతరాజు రామగిరి ప్రవీణ్. శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జెడ్.పి.టీ.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర వేదం, జైపూర్ సెప్టెంబర్ 27,**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా మంచిర్యాల, జిల్లాలోని జెడ్.పి.టీ.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టీ.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7 బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం. పి. పి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్. సి., 7 బి. సి., 3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.






# కూచిరాజ్ పల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న నూతన ప్లాటింగ్ వెంచర్ నిర్మాణాలను నిలిపివేయాలి

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నాయిని సంతోష్**

**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్27:**
మంథని మున్సిపాలిటీ పరిధిలో గల కూచిరాజ్ పల్లి గ్రామ శివారులోని 27 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి,నిరుపేద ధళితులకు చెందిన ఆబాధి భూమిని కొందరు వ్యక్తులు అక్రమ పట్టాలు సృష్టించి ప్లాటింగ్ నిర్మాణం చేపట్టారు.వెంచర్ కి సంబంధించిన పూర్తి సర్వే నెంబర్ లు అన్ని సేతు వారు రికార్డుల్లో,కాస్ర రికార్డుల్లో ఆబాది భూమి,గవర్నమెంట్ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్నది.ఈ వెంచర్ ఫ్లాటింగ్ తల్లాగు బఫర్ జోన్లలో నిర్మాణం చేయడం జరిగింది.ఈ యొక్క ఫ్లాటింగ్ వెంచర్ కి 27 సర్వే నెంబర్ లో గల భూమిలో కొంతమంది దళితులకు ఆ యొక్క భూమి ఉన్నట్టుగా సేతివారు రికార్డు చెపుతుంది.ప్లాటింగ్ వెంచర్ లో ఆబాది భూమి కూడా 6 ఎకరాలు ఉన్నట్టుగా కాస్ర రికార్డు చెబుతుంది.అక్రమ దారులు కొందరు కబ్జా చేసుకొని ఈ ఫ్లాటింగ్ వెంచర్ నిర్మాణం చేయడం జరుగుతుంది.ఈ వెంచర్ ల యొక్క నిర్మాణ పనులు నిలిపివేసి తిరిగి సర్వే నిర్వహించాలని,ఇట్టి అక్రమ ఫ్లాటింగ్ వెంచర్ పర్మిషన్స్ రద్దు చేస్తూ,ప్లాటింగ్ వెంచర్ కు సంబంధించిన సర్వే నెంబర్ లు అన్నిటిని కూడా ప్రతి రికార్డులను పరిశీలించి విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ఇట్టి వెంచర్ నిర్మాణం చేసిన నిర్వాహకులపై పూర్తి దర్యాప్తు చేపట్టి సరైన న్యాయం చేయగలరని బోయిన్ పేట్ నివాసి నాయిని సంతోష్,తండ్రి సత్తయ్య శనివారం రోజున పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు..




శ్రీయుత గౌరవనీయులైన పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ గారికి నమస్కరించి వ్రాయునది

ఆర్య

విషయం:

మంథని మున్సిపల్ పరిధిలో కూచిరాజ్పల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న నూతన ప్లాటింగ్ వెంచర్ నిర్మాణాలపై ఫిర్యాదు: నా మనవి ఏమనగా మంథని మున్సిపాలిటీ పరిధిలో గల కూచిరాజుపల్లి గ్రామ శివారులోని 27 సర్వే నంబరు గల ప్రభుత్వ మఱియు గ్రామం లోని ని రుపేద దళితులకు చెందిన ఆబాధి భూమిని కొందరు వ్యక్తులు వారి పేరిట అక్రమ పట్టాలు సృష్టించి ప్లాటింగ్ నిర్వహించడం జరుగుతుంది. వెంచర్ కి సంబంధించిన ఇట్టి పూర్తి సర్వే నెంబర్లు అన్ని కూడా సేతు వారు రికార్డులలో కాసరా రికార్డులలో ఆబాది భూమిగా మరియు గవర్నమెంట్ భూమి గా రేవెన్యు రికార్డులలో ఉన్నది. మరియు ఈ యొక్క ప్లాటింగ్ తల్లవాగు ((తళ్ళగు)బఫర్ జోన్లలో నిర్మాణం చేయడం జరిగింది పూర్తిగా ఈ యొక్క ప్లాటింగ్ వెంచర్ కి 27 సర్వేనెంబర్ గల భూమిలో కొంతమంది దళితులకు ఆ యొక్క భూమి ఉన్నట్టుగా సేతివారు రికార్డు చెపుతుంది .ప్లాటింగ్ వెంచర్లో ఆబాది భూమి కూడా 6 ఎకరాలు ఉన్నట్టుగా కాసరా రికార్డు చెబుతుంది .అక్రమదారులు కొందరు కబ్జా చేసుకుని ఈ ప్లాటింగ్ వెంచర్ నిర్మాణం చేయడం జరుగుతుంది .ఈ వెంచర్ల యొక్క నిర్మాణ పనులు నిలిపివేసి తిరిగి సర్వే నిర్వహించాలని ఇట్టి అక్రమ ప్లాటింగ్ వెంచర్ పై పర్మిషన్స్ రద్దు చేస్తూ మరియు ఇట్టి ప్లాటింగ్ వెంచర్ కు సంబంధించిన సర్వే నెంబర్లు అన్నిటిని కూడా ప్రతి రికార్డులలో పరిశీలించి.విలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ఇట్టి వెంచర్ నిర్మాణం చేసిన నిర్వాహకులపై కూడా తగు చర్యలు చేపడుతూ ఇట్టి ప్లాటింగ్ వెంచర్ పై పూర్తిగా దర్యాప్తు చేపడుతూ తగు న్యాయం చేకూర్చగలరని నా యొక్క మనవి

నోట్:పూర్తి ఆదారాలా జిరాక్సులు జత పరిచి ఇస్తున్నాను

ఇట్లు
N. Santhosh
నాయిని సంతోష
S/O సత్తయ్య
బోయిన్ పేట్
మంథని
పెద్దపల్లి
ఫోన్ నెంబర్: 8106190914

27 SEP 2025


# జైపూర్ సింగరేణి పవర్ ప్లాంట్‌లో మెగా బ్లడ్ డొనేషన్ శిబిరం

**అక్షర వేదం,జైపూర్, సెప్టెంబర్ 27**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి విద్యుత్ ప్లాంట్ లో
అక్టోబర్ 1న జాతీయ రక్తదాన దినోత్సవంను పురస్కరించుకొని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో శనివారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సిఐఎసఫ్ అధికారులు కమాండెంట్ చంచల్ సర్కార్, అసిస్టెంట్ సుధీష్ జాకర్, ఇన్స్పెక్టర్ బాలసుబ్రహ్మణ్యం, దివార్ ఏ.స్ తో పాటు సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు సమన్వయంతో నిర్వహించారు.శిబిరంలో పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ రక్తాన్ని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న థలసేమియా పిల్లలకు ఉచితంగా అందజేయబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఎం.సి మెంబర్ కాసర్ల శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సురేష్, శిరీష, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





# దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి ,లలిత దేవి అలంకార శోభితం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
ఇల్లంద మండలంలోని సూదిమళ్ళ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిన్నటి రోజున అమ్మవారు సౌభాగ్యలక్ష్మిగా దర్శనమివ్వగా కుంకుమార్చ కార్యక్రమాలతో పాటు ఈ రోజు శనివారంన ఘనమైన పూజను నిర్వహించారు . ఈరోజు లలితాదేవిగా, దర్శనమిచ్చారనీ, ఆలయ అర్చకులు రామానుజపురం కిషన్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్స్ ఖరారు



**అక్షర వేదం/మహాముత్తారం,సెప్టెంబర్27 :**
తెలంగాణ రాష్ట్రంలో 2025 సం” స్థానిక సంస్థల ఎన్నికల నగార మోగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ప్రభుత్వం విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ వివరాలు మహాముత్తారం మండలంలో ఇలా ఉన్నాయి. మహాముత్తారం ఎంపిటిసి ఎస్టీ జనరల్, కొర్లకుంట బీసీ మహిళ, యామాన్ పల్లి బీసీ జనరల్, కనుకునూరు జనరల్ మహిళ, పోలారం ఎస్సీ జనరల్, రేగులగూడెం ఎస్టి మహిళ, మీనాజీపేట ఎస్టీ జనరల్, బోర్లగూడెం జనరల్ గా ఎంపిటిసి స్థానాలు ఖరారు అయ్యాయి. మహాముత్తారం ఎంపీపీ ఎస్టీ రిజర్వేషన్ కాగా జెడ్పిటిసి కూడా ఎస్టీ రిజర్వేషన్ అయింది. మండలంలో 24 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ రిజర్వేషన్స్ ఎస్సీ 4, ఎస్టీ 8, బీసీ 6, యు ఆర్ 6 మొత్తం 24 రిజర్వేషన్స్ ఖరారు కావడం జరిగింది.

# ఛలో ది మానుకోట







“లంబాడీల ఆత్మగౌరవ సభ” సెప్టెంబర్ 28/9/2025.
అక్షర వేదం/ మహబూబాబాద్ జిల్లా:-సెప్టెంబర్ 27.
ఆత్మ గౌరవ సభ లంబాడీలకు ఊరుములు కోత్త కాదు, పిడుగుల వర్షం కోత్తకాదు, నిప్పుల వడగళ్లు పడిన, భూకంపం వచ్చిన కాని రాష్ట్ర నలుమూలల నుండి తండోప తండాలుగా జాతిలో పుట్టిన ప్రతి జాతిబిడ్డ రేపు మానుకోట గడ్డ మీద గర్జించి ఐక్యత చాటి విజయవంతం చేసి మన లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించాలి అని జరుగుతున్న దుష్ప్రచారాలను, కుట్రలను పటాపంచలు చేయాలని ప్రత్యేక మనవి.నోట్ మన మానుకోట సభకి లి”పోలీసుల అనుమతి” కూడా లభించినది అని తెలియజేస్తూన్నాము.
స్థలం : మహబూబాబాద్ ఎంఆర్వో ఆఫీసు ఎదుట.
సమయం: ఉ :10:00 ల నుండి.
జై సేవాలాల్..
మీ /డాక్టర్ .వీరన్న నాయక్ దంత వైద్య నిపుణులు

# చెన్నూరు లో యువతీ కాలు పైనుంచి వెళ్లిన ఆర్టీసీ బస్సు



**అక్షర వేదం, చెన్నూరు, సెప్టెంబర్ 27**
చెన్నూరు పట్టణంలో రావి చెట్టు వద్ద ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా వేమనపల్లి మండలం దస్నాపూర్ కు చెందిన ఓ యువతి తోపులాటలో కిందికి జారిపడి, బస్సు ఆమె కుడి కాలుపై నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మంచిర్యాల జిల్లాలో ఏసీబీకి చిక్కిన మరో అవినీతి చేప



**అక్షర వేదం, కన్నెపల్లి, సెప్టెంబర్ 27**

మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కార్యాలయంలోని పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి విభాగం లోని టెక్నికల్ అసిస్టెంట్ బానోత్ దుర్గా ప్రసాద్ (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) కింద నిర్మింపబడిన పశువుల కొట్టానికి సంబంధించిన కొలతలను కొలతల పుస్తకంలో నమోదు చేయడానికి, పెండింగ్ బిల్లును మంజూరు చేయడానికి అధికారిక సహాయం చేసేందుకు ఫిర్యాదుధారుని నుండి రూ.10,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు పట్టుబడినారు.ఒకవేళ ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతినిరోధకశాఖ వారి "టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి". అంతే కాకుండా వివిధ సామాజిక మాధ్యమాలయిన "వాట్సాప్ ( 9440446106) ఫేస్ బుక్ (తెలంగాణ ఏసీబీ), ఎక్స్ (ఏతెలంగాణా ఏసీబీ) వెబ్ సైట్ ( acb.telangana.gov.in ) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుదారుల,బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడును.

## పండిత్ దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ సమీపంలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 27:**

సేవా పక్వాడ 2025 లో భాగంగా కేంద్ర,రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శివాలయం ఆవరణలో పట్టణ కన్వీనర్ నాంపల్లి రమేష్ పర్యవేక్షణలో పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్,ప్రధాన కార్యదర్శి సామల అశోక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. భారతీయ జన సంఘం మాజీ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ హైందవ రాష్ట్ర సిద్ధాంతకర్త ఏకాత్మత మానవతావాదం లాంటి గొప్ప రచనలు చేసినటువంటి ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ జీవిత చరిత్ర అనువాదం రచించిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం అమ్మ పేరుతో మొక్కఅనే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం లో దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని మహనీయుల జయంతి పర్వదినాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తూ భవిష్యత్ తరాలకు ఉపయోగపడే లాగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపాక సత్య ప్రకాష్ ,సీనియర్ నాయకులు నారమళ్ళ కృష్ణ ,కోరబోయిన మల్లికార్జున్,పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్,దాసరి శ్రావణ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

# కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన..

**గుడిపూడి నవీన్ రావు ..**



**అక్షర వేదం/పురుషోత్తమాయిగూడెం, మరిపెడ మండలం:-సెప్టెంబర్ 27.**


మరిపెడ మండలం, పురుషోత్తమయాగూడెం గ్రామానికి చెందిన.. రాజిల్క భాగ్యలక్ష్మి ప్రార్ధన దేహాన్ని సందర్శించి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన..

మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రామడుగు అచ్యుత్ రావు ..

వారి వెంట -: శ్రీనివాస్, కళాధర్, శ్యామ్, ఉమేష్, నరేష్, సుధాకర్, తదితరులు ఉన్నారు..

**అక్షర వేదం/ మహబూబాబాద్ జిల్లా :-సెప్టెంబర్ 27.**

సద్దుల బతుకమ్మను ఈ నెల 30-9 - 2025 మంగళవారం రోజున జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



GOVERNMENT OF TELANGANA
YOUTH ADVANCEMENT, TOURISM & CULTURE (CA) DEPARTMENT

Memo No.1434/CA/2025-2 Dated:20.09.2025

Sub: Culture Department – Bathukamma Celebrations 2025 - Guidelines for organizing Bathukamma Celebrations 2025 in Districts - Regarding.

Ref: 1. G.O.Ms.No.02, YAT&C (CA) Department, Dated: 24.07.2014.
2. Government Memo No.1434/CA/2025-1, YAT&C (CA) Department, Dated: 01.09.2025.

-x-

As you are aware that, the Government of Telangana has declared Bathukamma as State Festival, since, formation of the State.

2. You are requested to take necessary action to facilitate the celebration of Bathukamma by the Public and provide suitable Safety & Security for immersion on Saddula Bathukamma Day i.e., on 30.09.2025. A copy of the instructions for organizing Bathukamma Celebrations 2025 is herewith enclosed.

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the Collectors & District Magistrates,
Telangana. (w.e.)
Copy to:
The Director,
Department of Language & Culture,
Hyderabad.(w.e.)
Sf/Scs.

//FORWARDED BY :: ORDER//

SECTION OFFICER

# యాభై శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న స్థానిక సంస్థల యూనిట్ లను గిరిజనులకే కేటాయించాలి

**- జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త**



**అక్షర వేదం /మరిపెడ :-సెప్టెంబర్ 27.**

మా తండా లో మా రాజ్యానికి ఐదు సంవత్సరాలలో పాడే కట్టిన కాంగ్రెస్ - జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త యాభై శాతం కంటే ఎక్కువ గిరిజన ఓటర్లు ఉన్న స్థానిక సంస్థల యూనిట్ లను గిరిజనులకే కేటాయించాలి - జాదవ్ రమేష్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త ఇరవై సంవత్సరాల లంబాడీల సుదీర్ఘ పోరాటం తరువాత మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర శేఖర్ గిరిజన ఆవాసాలను పంచాయతీ లను చేయడమా జరిగింది, చేసిన సంతోషం ఐదు సంవత్సరాలు తిరగకుండానే 90 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న తండా పంచాయతీ లను సర్పంచ్ ఎన్నికలలో వేరే వారికి కేటాయించడాన్ని లంబాడీల ఐక్య వేదిక తీవ్రముగా తప్పు పడుతున్నది. యాభై శాతం కంటే ఎక్కువగా జనాభా ఉన్న పంచాయతీ లను ప్రజాస్వామ్య బద్ధంగా గిరిజనులకు గత ప్రభుత్వాలు కేటాయించడం జరిగింది. రూరల్ జనాభా ఎక్కువ ఉన్న గిరిజనులకు వారి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలు అయిన జడ్పీటీసీ లలో, జెడ్పీ చైర్మన్ లలో, ఎంపీటీసీ లలో, ఎంపీపీ లలో, సర్పంచ్ లలో, ఉప సర్పంచ్ లలో , వార్డు మెంబర్ లలో రిజర్వేషన్లు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు వెలువడిన రిజర్వేషన్ కేటాయింపులను చూస్తే అర్థం ఔతుంది అని ధ్వజం ఎత్తారు.జరిగిన తప్పును వారం లోగా సరి దిద్దు కొని యాభై శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న సీట్లను గిరిజనులకు కేటాయించాలని అలాగే, ఇతర స్థానాల్లో పది శాతం రిజర్వేషన్ లను కేటాయించాలని లంబాడీల ఐక్య వేదిక ద్వారా డిమాండ్ చేస్తున్నాము.ఇటు మున్సిపల్ ఎలక్షన్స్ లలో, కార్పొరేషన్ ఎలక్షన్ లలో, అలాగే జిఎచ్ఎంసి ఎన్నికలో కూడా ఇక్కడ జనాభా తక్కువ ఉంది. అని మమల్ని విస్మరించి ఇవ్వాళ రూరల్ ప్రాంతాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మా పై కుట్ర చేయడాన్ని తీవ్రముగా ఖండిస్తున్నాం అని చెప్పారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించడం హర్షించదగ్గ విషయం

**- కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు గోటికార్ కిషన్ జీ**




**అక్షర వేదం/మంథని,సెప్టెంబర్ 27:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ జీవో నెంబర్ 9 ద్వారా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు గోటికార్ కిషన్ జీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ లు అమలు చేయుటకు శాస్త్రీయంగా కులగనన చేసి చట్టసభల్లో బిల్లు పాస్ చేసి గవర్నర్ కు పంపి గవర్నర్ ఆమోదం కోసం ఎదురుచూసి ఢిల్లీలో ధర్నా చేసిన ప్రయోజనం దక్కలేదన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సెప్టెంబర్ నెలలో స్థానిక ఎన్నికలు నిర్వహించడం కొరకు గడువు నియమించడంతో ప్రభుత్వం న్యాయ నిపుణులతో సంప్రదించి 42 శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. 42 శాతం రిజర్వేషన్ తో ఎంపీపీ,జెడ్పిటిసి స్థానాలకు సీట్లను కూడా కూడా ఖరారు చేసిందన్నారు.ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీలకు ఎక్కువ శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు దక్కుతుందన్నారు.బీసీ రిజర్వేషన్ ల కల సహకారం అవుతున్నందున బీసీలంతా సంతోషించి రాష్ట్ర ముఖ్యమంత్రి కి,రాహుల్ గాంధీకి,శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపవలసిందిగా బీసీ నాయకులకు గోటికార్ కిషన్ జి విజ్ఞప్తి చేశారు..

# మంజీరా మహోగ్రరూపం... ఏడుపాయల జలవిలయం..!

**-ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్న మంజీరా నది..**
**-నీట మునిగిన ఏడుపాయల ఆలయం..**
**-ప్రధాన రహదారులు మూసివేత...**




**పాపన్నపేట,అక్షర వేదం**

పాపన్నపేట మండలం చుట్టూ గల మంజీరా నది మహోగ్రరూపాన్ని దాల్చింది ఎగువన కురిసిన భారీ వర్షాలతో సింగూరు జలాశయానికి భారీగా వరద వస్తుండడంతో జలాశయం నుండి దిగువకు లక్ష 25 వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదలడంతో మంజీరా నది మహోహెుగ్రరూపాన్ని దాల్చి ప్రవహిస్తూ ఏడుపాయల వనమంతా జలమయంగా మారింది.ఆలయం ముందు నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ ప్రధాన ఆలయం పై కప్పును తాకుతూ మంజీరా నది ప్రమాదక స్థాయిలో ప్రవహిస్తుంది. నది ఉగ్రరూపానికి ఏడుపాయల ఆలయం వద్ద గల ప్రసాదాల పంపిణీ షెడ్డు వరద ప్రవాహం లో కొట్టుకుపోయింది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనమంతా జలమయంగా మారడంతో అప్రమత్తమైన పోలీసులు స్థానిక అధికారులు రాకపోకలను నివారించడానికి దారులన్నీ మూసివేయబడ్డాయి ఆలయానికి వచ్చే భక్తులు వారి ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

**పాపన్నపేట కు రాకపోకలు నిలిపివేత..**

పాపన్నపేట మండలం చుట్టూ గల మంజీరా నది ఉగ్రరూపం దాల్చి ప్రవహిస్తుండడంతో మండలానికి వచ్చే రెండు దారులైనటువంటి ఏడుపాయల, ఎల్లాపూర్, వద్ద గల రెండు బ్రిడ్జిలు మంజీరా నది ప్రవాహంలో మునిగిపోవడంతో అప్రమత్తమైన అధికారులు దారులను మూసివేసి నదీ ప్రవాహం వైపు ఎవరు వెళ్లకుండా పోలీసులు, స్థానిక అధికారులు భారీ కేడ్లు ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అలాగే మండలం చుట్టూ మంజీరా నది ప్రవాహం పెరగడంతో నది పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయి.దీంతో మండలంలో విద్యుత్,వ్యవసాయ రంగంపై భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉంది

# నిబద్ధత కలిగిన రాజకీయ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ.

**మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర.**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



**మహేశ్వరం, అక్షర వేదం**

నిబద్ధత కలిగిన రాజకీయ నేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నాయకులలో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజికి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. నిజాం పాలనపై నిప్పుల యుద్ధం చేసిన ధీరుడు అని ఆమె పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించడం జరిగిందని తెలిపారు. చేనేత సహకార ఉద్యమంతో పాటు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక భూమిక పోషించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మంచె పాండు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ నేత, నాయకులు మునగపాటి నవీన్, వర్కల యాదగిరి గౌడ్, పోచారం సుధాకర్ రెడ్డి, అంబయ్య యాదవ్, ఆనందం, శివగంగ దేవాలయం మాజీ చైర్మన్లు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, కాకి కుమార్, మంత్రి రాజేష్, లచ్చా నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య, దుద్దు కృష్ణ యాదవ్, జోరల రమేష్, చంద్రమౌళి, మహేందర్, ఒగ్గు లింగం, వీరిబాబు పద్మశాలి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.